
2లో

## నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 28 శనివారం సంపుటి : 27 సంచిక : 237

# భూ సమస్యలే ప్రధానంగా స్పందన కు అర్జీల వెల్లువ

- ఎర్రగొండపాలెం సబ్ రిజిస్టర్ పై విచారణకు ఆదేశం
- పెండింగ్లో ఉన్న మంచినీటి బిల్లులు 40 కోట్ల రూపాయలు అందజేత



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: సమస్యల పరిష్కారం లక్ష్యంగా శుక్రవారం త్రిపురాంతకంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి అర్జీలు వెల్లువెత్తాయి. మండల కేంద్రమైన త్రిపురాంతకం లోని ఎంపీడీవో కార్యాలయం లో జరిగిన ప్రత్యేక స్పందన కార్యక్రమం కలెక్టర్ దినేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో అత్యధికంగా భూ సమస్యలపైనే అర్జీలు రావడం విశేషం. వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఓ అర్జీ దారుడు ఫిర్యాదు మేరకు ఎర్రగొండపాలెం సబ్ రిజిస్టర్ పై జిల్లా రిజిస్టార్ తో మాట్లాడి పరిష్కారం లభించకపోవడంతో సబ్ రిజిస్టర్ పై విచారణ చేయవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. 118 ఎకరాల వెల్లంపల్లి భూములు 2018లో అక్రమ ఆన్లైన్ జరిగిందని ఆర్డీవో కోర్టు ఆశ్రయించగా ఇంతవరకు పరిష్కారం కాలేదని వెల్లంపల్లి బాధితులు అర్జీలు అందించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ నాలుగు వారాల్లో పరిష్కరిస్తామని తెలిపారు. నడిపాలెం గ్రామ భూ సమస్యపై సి పి ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. త్రిపురాంతకం మండలం కరువు మండలంగా ప్రకటించాలని సిపిఐ మండల పార్టీ నాయకులు వినతిపత్రం అందించారు. ఎస్సీ బాలికల వసతి గృహానికి స్థలం మంజూరు చేయాలని వామపక్షాల ఆధ్వర్యంలో వినతి పత్రం 2లో

## జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ , మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ లు శుక్రవారం త్రిపురాంతకం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. నవంబర్ మూడో తారీఖున రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే స్టేట్ ఎచీవ్మెంట్ సర్వే ఎగ్జామ్ గురించి విద్యార్థులు ఎలా ఎగ్జామ్ రాయాలి, ఎలా ప్రిపేర్ అవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల తాసిల్దార్ కిరణ్ కుమార్ ,మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర్, మండల విద్యాశాఖ అధికారులు కె.తులసి మల్లికార్జున నాయక్, టి.రాజశేఖర్ రెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రక్తదానం తో మరొకరికి ప్రాణదానం

- డియస్పి వీర రాఘవరెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం: పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మార్కాపురం పట్టణ పోలీసు స్టేషన్ ఆవరణలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డియస్పి వీర రాఘవరెడ్డి మాట్లాడుతూ రక్తదానం వలన మరొకరికి ప్రాణదానం చేసిన వారం అవుతామన్నారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించామని తెలిపారు. 2లో

## నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ

అగ్ని న్యూస్, తర్లుపాడు:తర్లుపాడు మండలం చెన్నారెడ్డి పల్లి గ్రామంలో పలు నూతన భవనాలను మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి శుక్రవారం ఉదయం ప్రారంభించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు,రైతు భరోసా, వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు జగనన్న ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ముందుగా ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి కి గ్రామస్తులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారుఈ కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డి,ఎంపీడీవో నరసింహులు, నాయకులు సుబ్బారెడ్డి, మురారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలే ప్రధానంగా స్పందన కు అర్జీల వెల్లువ

అందించగా తహసిల్దారును  స్థలం కేటాయించాలని ఆదేశించారు. అర్జీలు మొత్తం 220 వచ్చినట్లు ఆయన తెలిపారు.అలాగే మంచినీటి సరఫరా బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, వాటికి సంబంధించిన 40 కోట్ల రూపాయలు అందచేశామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సేదు మాధవన్ తో పాటు, జిల్లాలో ఉన్నతాధికారులు, డివిజన్, సర్పంచులు, మండల స్థాయి అధికారులు  పాల్గొన్నారు.

## రక్తదానం తో మరొకరికి ప్రాణదానం

పోలీసు అమరవీరుల గృహాలను సందర్శించి వారిని పరామర్శించామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం సీఐ భీమా నాయక్, పట్టణ ఎస్ఐ లు కోటేశ్వరరావు,సువర్ణ, గ్రామీణ ఎస్ఐ నాయక్, హెచ్డిఎఫ్సి బ్యాంక్ సిబ్బంది,రక్తదాతలు పాల్గొన్నారు.







## పేద ప్రజల ఆరోగ్యమే జగనన్న లక్ష్యం

### - ఎంపీడీవో చందన



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం మండలం నికరంపల్లి గ్రామం లో జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరం శుక్రవారం నిర్వహించారు. సభకు ఎంపీడీఓ తోట చందన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు వీలుగా సురక్ష కార్యక్రమం చేపట్టారని అన్నారు. ప్రజలు సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. రోగులను పర్యవేక్షించేందుకు స్పెష లిస్ట్  డాక్టర్లు  ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా కళ్లద్దాలు,మందులు పంపిణీ చేశారు. పీహెచ్సీ వైద్యులు హిమబిందు, సిహెచ్ జయ భారతి, రాహుల్ రెడ్డి, కిషోర్ కుమార్, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది,  వైసీపీ నాయకులు పంచాయతీ కార్యదర్శిసచివాలయ  సిబ్బంది గ్రామ వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, కన్వీనర్లు, పాల్గొన్నారు.

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సబ్ కలెక్టర్ దంపతులు



అగ్ని న్యూస్, త్రిపురాంతకం:మండల కేంద్రం త్రిపురాంతకం లోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి,శ్రీమత్ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి దేవాలయాలను మార్కాపురం సబ్ కలెక్టర్  సేదు మాధవన్, ధర్మపత్ని కందుకూరు సబ్ కలెక్టర్  ఎస్.ఎస్. శోభికలు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు.ఈ సందర్భంగా అమ్మవారికి  పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారము స్వాగతం పలికారుఅర్చకులు ప్రసాద్ శర్మ వేదాశీస్సులు ఇచ్చి,తీర్థప్రసాదాలు అందజేసిశారు. వారివెంట స్థానిక తహసిల్దార్ కిరణ్ పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష - పేద ప్రజలకు ఆరోగ్య రక్ష

### - మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల



అగ్ని న్యూస్,మార్కాపురం: జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజల పాలిట రక్ష అని మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు జగన్ అన్న సురక్షా శిబిరం నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు వీలుగా సురక్ష కార్యక్రమం చేపట్టింది అని అన్నారు. ప్రజలు సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. రోగులను పర్యవేక్షించేందుకు స్పెష లిస్ట్ డాక్టర్ లు ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా కళ్లద్దాలు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, కమిషనర్ గిరి కుమార్ ,డా రాహుల్,వార్డ్ అధ్యక్షులు హనుమంత రావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కన్వీనర్లు, ఎఎన్ఎం లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారు జర జాగ్రత్త




### - డియస్పి వీర రాఘవరెడ్డి

అగ్ని న్యూస్, గిద్దలూరు: సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెట్టే వారు జాగ్రత్తలు తీసుకోవాలి అని మార్కాపురం డియస్పి వీర రాఘవరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన సిఐ దేవ ప్రభాకర్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. గిద్దలూరు నుంచి రాచర్ల వెళ్ళే ఆటోలో యువతి పట్ల ఒక కానిస్టేబుల్ తప్పుడు గా ప్రవర్తించినట్లు వాట్సాప్ లో వైరల్ చేశారని, దానిపై విచారణ జరిపితే అది అవాస్తవం అని తేలిందన్నారు. ఇలాంటి పోస్టులు పెట్టే వారు జాగ్రత్తలు తీసుకోవాలి అని హెచ్చరించారు. మీడియా సమావేశంలో రాచర్ల ఎస్ఐ కృష్ణ పావని కూడా పాల్గొన్నారు.



## అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించండి

### - కలెక్టర్ ను కోరిన ప్రజలు

అగ్ని న్యూస్,త్రిపురాంతకం: మండల కేంద్రం త్రిపురాంతకం లో అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని స్థానికులు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. మండల కేంద్ర మైన త్రిపురాంతకంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో శుక్రవారంనిర్వహించిన ప్రత్యేక స్పందన కార్యక్రమంలో మండల ప్రజలు, అయ్యప్ప భక్తులు, ధార్మిక సంస్థల వారు స్థలం కేటాయించాలని కోరారు.మండలంలో వెయ్యికి పైగా అయ్యప్ప భక్తులు మాలధారణ చేసి,అయ్యప్ప ఆలయాలు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, స్థలం కేటాయించమని వినతి పత్రం అందజేశారు.గతంలో పాత పోలీస్ స్టేషన్ వద్ద కొందరు భక్తులు భజన చేసుకుందామని, స్వామి వారి ప్రతిమను నెలకొల్పగా నాటి పోలీసులు హడావిడి చేసి అయ్యప్ప ప్రతిమతో పాటు పూర్వం నుండి అక్కడ ఉన్న దేవీ దేవతల విగ్రహాలను కూడా రాత్రికి రాత్రే మాయం చేసి హిందువుల మనోభావాలను దెబ్బ తీశారని తెలిపారు. మెజారిటీ ప్రజలు గా ఉన్న హిందువుల, వివిధ రకాల మాల ధారణ చేసే భక్తుల అవసరాల దృష్ట్యా అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ జిల్లా సభ్యులు యామర్తి ధనుంజయరావు, చిలుకూరి భాస్కర్ రెడ్డి, రామిరెడ్డి, కజ్జయం పూర్ణయ్య,ఎలుగూరి రమేష్, చిట్టిబాబు,శ్రీనివాస రావు, కాసుల ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్ రైజ్-75 ఈవెంట్ లో పోలీస్ సిబ్బంది



అగ్ని న్యూస్, ఒంగోలు:శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ 75వ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న ఫిట్ రైజ్-75 ఈవెంట్ సందర్భంగా జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆదేశాల మేరకు ఎఆర్ డిఎస్పీ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ గ్రౌండ్ లో సిబ్బందికి యోగ, వ్యాయామము రన్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ సిబ్బంది జీవనశైలిని ఆరోగ్యకరంగా మెరుగుపరచడం, శారీరక దృఢత్వం మానసిక ఏకాగ్రత సాధించడం ఈ ఈవెంట్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని అధికారులు తెలిపారు.హైదరాబాదులోని నేషనల్ పోలీస్ అకాడమీ 75వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా వర్చువల్ గా హాజరై ప్రసంగించిన కేంద్ర హోంమినిస్టర్ అమిత్ షా సందేశాన్ని జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పోలీస్ అధికారులు సిబ్బంది వర్చువల్ విధానం ద్వారా ఆలకించారు. కేంద్ర హోంమినిస్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ స్థాపించిన దగ్గర నుంచి ఎంతో ఉన్నతమైన వ్యక్తిత్వాలు కలిగి ఉండే అధికారులను తీర్చిదిద్ది ప్రజాసేవకే అంకితమయ్యేలాగా చేస్తున్నట్లు, అలాగే విదేశాలలో ఉన్న అధికారులు ఈ అకాడమీ ద్వారా ట్రైనింగ్ పూర్తి చేసుకొని వివిధ దేశాలలో భారతదేశ కీర్తి ప్రతిష్టలను పెంచేలా ప్రజాసేవ చేస్తున్నారని, పోలీసు అధికారులు మెరుగైన ప్రజా సేవ చేయడానికి పోలీసు అధికారులు ఆరోగ్యంగా శారీరకంగా బలంగా ఉన్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, హరిబాబు, ఆర్ఎస్ఐ లు , సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth

28 శనివారం,అక్టోబర్ 2023

## గిరిజనులకు ఏమి చేశారో చెప్పి సామాజిక సాధికార



# బస్సు యాత్ర చేయాలి

- గిరిజన విద్యార్థి సమాఖ్య ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: గిరిజనుల అభివృద్ధికి ఏ మాత్రం దృష్టి పెట్టని వైసీపీ ఇప్పుడు యాత్రల పేరుతో ప్రజలను మోసం చెయ్యటానికి వస్తుందని, వారిని నమ్మే పరిస్థితిలో గిరిజన నాయకులు ప్రజలు సిద్ధంగా లేరని గిరిజన విద్యార్థి సమాఖ్య ప్రకాశం జిల్లా అధ్యక్షులు బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు.గత ప్రభుత్వంలో గిరిజన ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అములుచేశారని, కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చి సంక్షేమ పథకాలను రద్దు చేశారని , రద్దు చేసిన సంక్షేమ పథకాల గురించి అభివృద్ధికి నోచుకోని గిరిజన ప్రజలకు వైసిపి ప్రభుత్వ నాయకులు సమాధానం చెప్పగలరా అంటూ ప్రశ్నించారు.వైసిపి ప్రభుత్వం, వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సామాజిక బస్సుయాత్ర లో సామాజికంగా దళిత గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని వివరించి చెప్పే నాయకులు ఒక్కరైనా ఉన్నారా లేదా వైసీపీ పార్టీ కి బజన చేసే నాయకులు ఉన్నారా అని సందేహం వ్యక్తం చేశారు. దళిత గిరిజనుల అభివృద్ధి కోసం ఉన్న 27 సంక్షేమ పథకాలను ఎందుకు రద్దు చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అందులో భాగంగానే గత ప్రభుత్వ హయాంలో దళిత గిరిజనుల విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన బిఎస్ స్కీమును, వైసీపీ ప్రభుత్వం రద్దు చేస్తే ఆ స్కీమ్ ను పునరుద్ధరించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని ,ఈ తీర్పు వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టుగా గుర్తించాలని అన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్రలో వైసిపి నాయకులు దళిత గిరిజనులకు రద్దు చేసిన కార్పొరేషన్ రుణాల గురించి , రద్దు చేసిన పెళ్ళికానుక గురించి సమధానం చెప్పగలరా అని అన్నారు.ఉన్నత విద్యాభ్యాసం చేసిన విద్యార్థులకు ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేని ఈ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పగలదా, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లింపు గురించి సమాధానం చెప్పగలదా అని ప్రశ్నించారు.గత నాలుగున్నర సంవత్సరాలుగా దళిత గిరిజనుల కోసం ఎంత నిధులను వారి జీవన స్థితిగతుల మార్పు కోసం కేటాయించినారో శ్వేతా పత్రం విడుదల చేయాలని గిరిజన విద్యార్థి సమాఖ్య ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్ డిమాండ్ చేశారు.నవరత్నాల పేరుతో నయ వంచనాలు చేసి కేవలం దళిత గిరిజన బహుజనుల ఓట్లతో గెలిచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలు దగ్గరపడటంతో మరలా దళిత గిరిజన బహుజనులను మోసం చేయటానికి సామాజిక సాధికార బస్సు యాత్ర పేరుతో సిద్ధమయ్యారని ఆరోపించారు.దళిత గిరిజనులను ఓట్లు అడిగే అర్హత వైసిపి నాయకులు కోల్పోయారని,వచ్చే ఎన్నికల్లో దళిత గిరిజన ప్రజలు వైసీపీ పార్టీకి చరమగీతం పాడటానికి సిద్ధంగా ఉన్నారని,గిరిజనులకు సంక్షేమ కార్యక్రమాలు పథకాలు, ఉపాధి అవకాశాలు, అభివృధి చెయ్యలేని వైసీపీపార్టీ కి గెలిపించడానికి గిరిజనులు సిద్ధంగా లేరని బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్ స్పష్టం చేశారు.

# సంక్షేమ సారధి జగనన్న

## - మంత్రి సురేష్



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని సక్రమంగా ప్రజల దరి చేర్చిన ఘనత వైయస్సార్సీపీకి దక్కుతుందని, సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేస్తున్న జగనన్న సంక్షేమ సారధి అని మంత్రి సురేష్ పేర్కొన్నారు.నియోజకవర్గ కేంద్రం యర్రగొండపాలెం పట్టణంలోని ఒకటవ సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి హాజరైన మంత్రి సురేష్ కు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేకూడని చేపట్టని రీతిలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగనన్నకు మాత్రమే దక్కుతుంది అన్నారు. గత ప్రభుత్వాలు చివరికి పెన్షన్లు కావాలన్నా జన్మభూమి కమిటీల ఆమోదం తప్పనిసరి అని, అలా కాక నేరుగా పథకాలను ప్రజల దరి చేర్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుంది అని అన్నారు.ప్రపంచ రాజకీయ చరిత్రలో మొదటి స్థానం జగనన్న మాత్రమే దక్కించుకున్నారు అన్నారు. కానీ ప్రస్తుతం తీవ్ర స్థాయిలో అవినీతికి పాల్పడి జైలు ఊసలు లెక్కబెడుతున్న నాయకుడు మరోమారు ప్రజలను మోసగించడానికి ప్రయత్నం చేస్తున్నారని, అందుకు సొంత పార్టీని పెట్టుకున్న ఒక నాయకుడు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో నాయకుడికి మద్దతు తెలియజేస్తున్నారని,అటువంటి నాయకుడిని నమ్మవద్దు అన్నారు. రాజకీయాలంటే ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ఉండాలని అలా కాక నేను పార్టీని ఏర్పాటు చేశాను నా పార్టీకి చెందిన అభిమానులు కార్యకర్తలు మరో పార్టీకి మద్దతు తెలియజేయాలని కోరడం అందుకు తన అభిమానులు పని చేయాలని కోరడం ప్రపంచ రాజకీయ చరిత్రలో ఆయన పేరు మాత్రం నిలుస్తుంది అన్నారు.ఒకవైపు జగనన్న ప్రభుత్వంపార్టీలో కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తుందని ఈ ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించడానికి రాష్ట్ర ప్రజలంతా సంసిద్ధులై ఉన్నారని మంత్రి సురేష్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరో మారు జగనన్న ముఖ్యమంత్రి కావడం తధ్యమని ఆయన గెలుపును అడ్డుకునే శక్తులు రాష్ట్రం లో లేవని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈపాటికి తెదేపా, జనసేన కుటిల రాజకీయాలు ప్రజలకు అర్థమయ్యాయి అన్నారు... రాజకీయాలలో నైతిక విలువలు ఉండాలని విలువలు లేకుండా ప్రవర్తించే పార్టీలను నాయకులను రాష్ట్ర ప్రజలు ఏనాడు నమ్మరు అన్నారు. జరగనున్న ఎన్నికలలో వారికి పరాభవం తప్పదని ఈ సందర్భంగా మంత్రి సురేష్ పేర్కొన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మరోమారు వైఎస్ఆర్సిపి పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపు గుర్రం ఎక్కడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.అనంతరం ఒకటవ సచివాలయ పరిధిలో ప్రతి గృహాన్ని సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పథకాలను సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే పరిష్కరించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు మూర్తి రెడ్డి, ఓబుల్ రెడ్డి, ఎంపిపి కిరణ్ గౌడ్,అధికారులు పాల్గొన్నారు.

## ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు తనిఖీ



అగ్ని న్యూస్, కొమరోలు: మండలంలోని కొమరోలు, రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గిద్దలూరు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు మందుల లభ్యత, పరీక్షల పనితీరు అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు, రికార్డులు నిర్వహణ అంశాలపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మందుల లభ్యత, పరీక్షల పనితీరు అడిగి తెలుసుకున్నారు.

## నా మట్టి నా దేశం అమృత కలశ యాత్ర ప్రారంభం



అగ్ని న్యూస్,మార్కాపురం: అమరులైన మన దేశ సైనికులకు తోడుగా మనం ఉన్నామని తెలిపేందుకు సంఘీభావంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న నా మట్టి నా దేశం అమృత కలశ యాత్ర కార్యక్రమాన్ని శాసనసభ్యులు కే పి నాగార్జున రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రతి సచివాలయం నుండి సేకరించిన మట్టిని కలశంలో ఏర్పాటు చేసి ఈ కలశాన్ని దేశ రాజధాని ఢిల్లీలో ఆఫీస్ వారికి అందజేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్,కమిషనర్ గిరి కుమార్ , డా రాహుల్ వార్డు ఇన్ చార్జి ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు.

# నగదు రహిత లావాదేవీలు జరగాలి

**- కలెక్టర్ దినేష్ కుమార్**



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: ప్రతి గ్రామ పంచాయతీ లో నగదు రహిత లావాదేవీలు జరగాలని కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలో నిర్వహించిన ప్రత్యేక స్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రజల వద్ద నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. అనంతరం గ్రామ పంచాయతీలలో నగదు రహిత లావాదేవీలు నిర్వహించుట పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి జి. వి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మట్టిపల్లి భాగ్యలక్ష్మి వారి వద్ద నుండి ఇంటి పన్ను రూ. 3132 లు నగదు రహిత లావాదేవీల రూపంలో వసూలు చేశారు. ఏ పి పంచాయతీ యాప్ నుండి సదరులావాదేవికి సంబంధించిన రశీదు వారికి అందజేశారు. అన్నీ గ్రామ పంచాయతీ లలో నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలని, తద్వారా గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం జరగదని, గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. అనంతరం స్థానిక మండలంలోనిరాజుపాలెం గ్రామ పంచాయతీ నందు ఎస్ డబ్ల్యూపిసి షెడ్ పరిశీలించారు. షెడ్ నిర్వహణ ఇంకా మెరుగుపరచాలని సూచించారు. షెడ్ దగ్గర నిర్వహించే రికార్డులు తనిఖీ చేశారు. తయారైన వర్మి ప్యాకెట్ లనుపరిశీలించి స్థానిక వ్యక్తికి వాటిని అమ్మారు. కార్యక్రమంలో విస్తరణాధికారి, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.



## సామాజిక సాధికార బస్సు యాత్రపై దిశానిర్దేశం

అగ్ని న్యూస్,పొదిలి: వివేకానంద డిగ్రీ కళాశాలలో కొనకనమిట్ల మండలం నాయకులకు సామాజిక సాధికార బస్సు యాత్ర, వై ఏపీ జగన్ నీడ్స్ కార్యక్రమల పై శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనువాసరెడ్డిలు పాల్గొని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో యంపిపి మురళి కృష్ణ, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడు కొండలు, మండల కన్వీనర్ మోర శంకర్ రెడ్డి, సచివాలయకన్వీనర్ సూరవరపు వెంకటరెడ్డి అయా గ్రామల సర్పంచ్ లు, యంపిటిసి లు సచివాలయ కన్వీనర్ లు, సారథులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్నిన్యూస్ The Power Of Truth

28 శనివారం,అక్టోబర్ 2023

# వేల్పనూరు లో టీడీపీ విస్తృత సమావేశం



అగ్ని న్యూస్, ఆత్మకూరు: నియోజకవర్గం లోని వేల్పనూరు గ్రామంలో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖర రెడ్డి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈసమావేశంలో నంద్యాల పార్లమెంట్ ఇంఛార్జి మాండ్ర శివానంద రెడ్డి,పరిశీలకులు వక్కలగడ్డ మల్లికార్జున, అన్ని మండలాల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. భవిష్యత్తు లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులు, కార్యకర్తలు చర్చించారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)